యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★ "Registered" VSP / 142 / 2018- 2020

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

₹ : 5

CHRISTAVANAADU

TELUGU FORTNIGHTLY REGD. NEWS PAPER
PUBLISHED FROM VISAKHAPATNAM

RNI APTEL / 2006 / 17980

ఎడిటర్ : వై.కనకరాజు

Post Box No. : 2
AdarshNagar(Po)
Visakhapatnam - 530 040

Website : christavanaadu.weebly.com
christavanaadu@gmail.com | christavanadu@gmail.com
christavanaadu1@yahoo.co.in
facebook: christavanaadu

Br Y Kanaka Raju : 7981542666 / 9346960601
Br Y L Raviraju : 9985656511 | Br Y Dhana Raju : 9866113513

సంపుటి : 12 సంచిక : 10 2018 జనవరి 1-15 పేజీలు : 8

దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము.

## సత్యవాక్య పోరాటంలో... 12వ, సంవత్సరం.




నీ (దేవుని) వాక్యమే సత్యము ★
నీ ధర్మశాస్త్రము కేవలము సత్యము ★

దేవుని వాక్యమే సత్యమని పరిశుద్ధ గ్రంథం నిర్ద్వంద్వంగా తెలుపుతుంది. సత్యమన్నదానికి మరో పర్యాయపదం 'నిజం' అంటారనేకులు. క్రైస్తవులు మాత్రం దేవుని వాక్యాన్నే 'సత్యము' అంటారు. నిజమన్నది అబద్ధమవొచ్చునేమోగాని,

2లో



మదర్ థెరెస్సా జీవిత కథ అంటే భగవంతుని ఆత్మకథ

- డా. గరికపాటి



వివేకశూన్యులు ఏకపక్షవాదులై వారిననుసరించువారిని అయోమయంలో పడేస్తారు.

- డా.నిరీక్షణ కె.కంచర్ల, హైద్రాబాద్.



మనం చేసే పనిలో మంచి కనబడాలి కానీ.. మనిషి కనపడక్కర్లేదు!

- అల్లు అర్జున్ 'దువ్వాడ జగన్నాథం' చిత్రంలో

"వారు పూర్ణ హృదయముతో ప్రమాణము చేసి పూర్ణ మనస్సుతో ఆయనను వెదకియుండిరి గనుక యెహోవా వారికి ప్రత్యక్షమై చుట్టూనున్న దేశస్థులతో యుద్ధములు లేకుండ వారికి నెమ్మది కలుగజేసెను" అని దినవృత్తాంతములు 2వ, గ్రంథం 15:15 వచనం 'క్రైస్తవనాడు'కు సరిపోతుందని రాసి, 'క్రైస్తవనాడు' పేపరు గురించి సాక్ష్యమిచ్చిన 'కంఫర్ట్ ఇన్ క్రైస్ట్ చర్చ్' పాస్టర్ శ్రీమతి రేచల్ ఆలీస్ ఫిల్బర్ట్ గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాం - 'క్రైస్తవనాడు' కుటుంబాలు, తెలుగు రాష్ట్రాలు.





ఎన్నో అవరోధాల్ని అధిగమిస్తూ ముందుకు సాగుతున్న రాష్ట్రాలు మనవి. మరింత పురోభివృద్ధి సాధించేలా మన ప్రార్థనలు నాయకులకు తోడ్పడాలి. 'క్రైస్తవనాడు' పేపరు పాఠకులు తమ తమ కుటుంబ ప్రార్థనల్లో.. మన ముఖ్యమంత్రులు, మంత్రులు తదితర నాయకులను గుర్తుచేసుకోవాలని కోరుతున్నాం - ఎడిటర్.





క్రైస్తవ విశ్వాసులైన
కాపు, కమ్మ, రెడ్డి, బ్రాహ్మణ, వైశ్య, బి.సి. తదితర కులాల
వివాహ సంబంధాల కోసం
సంప్రదించండి : కె.ఏడుకొండలరెడ్డి, నెల్లూరు. ఫోన్ : 9440649277

(మొదటిపేజీ తరువాయి)

'సత్యము' అలా ఎన్నటికీ కాదు.. కానేరదు. 'సత్యము' స్థిరమైనది. మారనిదన్నదే క్రైస్తవులకున్న ఓ బలమైన విశ్వాసం. అందుక్కారణం అది పరిశుద్ధ గ్రంథంలో సంపూర్ణం. మార్పునొందజాలని అక్షర సాక్ష్యం. మరి నిజమెలా అబద్ధమౌతుంది? చంద్రబింబం అద్దంలో కన్పడినంతమాత్రాన అది అంత చిన్నది కాదన్నది నిజం. అద్దంలో పట్టేంత చిన్నదిగా ఉండడమన్నది నిజం. అలాగే అంత చిన్నదీ కాదన్నదీ నిజమే. అదొక గ్రహం. భూమి కంటే కొంత చిన్నదన్నదే అసలైన నిజం. అలాగే లోకుల వాగ్దాటి, అబద్ధ సాక్ష్యాధారాల వల్ల ఎన్నో నిజాలు సమాది ,చేయబడుతున్నాయి. అబద్ధాలైపోతున్నాయి. అందువల్లే 'సత్యము' అంటే సత్యమేగాని, 'నిజం' అనేందుకు క్రైస్తవ పండితులు ఒప్పరు. నిజమన్న పదం 'సత్యానికి' పర్యాయపదం కాదంటూ వివరిస్తారు. అందుక్కారణం? దేవుని మాటలే 'సత్యము'. అవెన్నటికీ మారవు. మార్చేశక్తి ఎవరికీ లేదు. మార్చలేరు కూడా! 'సత్యవంతుడు' సర్వలోకులకు తండ్రియైన దేవుడన్నదే యేసుక్రీస్తు బోధ. యేసే 'సత్యము' అని దేవున్ని తెలిపే గ్రంథమైన పరిశుద్ధ గ్రంథం సాక్ష్యం. దేవుడు 'సత్యవంతుడు'.




యేసుక్రీస్తు 'సత్యదేవుడు' ఇది పరిశుద్ధ గ్రంథం ద్వారా లోకానికి తెలియబడినది. దాన్ని ఎరుగుతూ అనేకులకు తెలుపుటకే యేసుక్రీస్తు శిష్యులను ఏర్పాటు చేసుకున్నారు. వారి ప్రచారం ఆ తరం నాడు మొదలై యుగాంతం వరకు అప్రతిహతంగా సాగుతూనే ఉంటుంది. అందుకు 'దేవునికి స్తోత్రము'. దేవుని వాక్యము సత్యము. ఆ సత్యమునకు స్వరూపమే ప్రభువైన యేసుక్రీస్తు. ఇది పరిశుద్ధ గ్రంథమిచ్చే ఘనమైన సాక్ష్యం. లోకానికి క్రైస్తవులచే ప్రకటింపబడుతున్న దైవ సందేశం.

(మిగతా వచ్చే సంచికలో)

క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమ పరుస్తున్నప్పుడు ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. మరిన్ని రాసేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోగలరని కోరుతున్నాం -ఎడిటర్.

# గులకరాళ్ళే మహాయుధాలు



రెవ.టి.ఎ.ప్రభుకిరణ్
హైద్రాబాద్

మన శక్తికి, సహనానికి, జ్ఞానానికి మించిన పరిస్థితుల్ని ఎదుర్కోవలసి వస్తే దావీదును తప్పక జ్ఞాపకం చేసుకోవాలి. ఒకసారి దేవుని ప్రజలైన ఇశ్రాయేలీయులకు వారి బద్ధశుత్రువులైన ఫిలిష్తీయులకు మధ్య భీకరమైన పోరాటం జరుగుతోంది. అయితే సౌలు రాజు సారథ్యంలో దేవుని ప్రజలు శత్రువుల ఎదుట నిలువలేని అవమానకరమైన పరిస్థితుల్లో దావీదు రంగ ప్రవేశం చేసాడు. ఫిలిష్తీయుడైన గొల్యాతు అనే మహా బలాఢ్యుడు పెట్టే పెడబబ్బలకే ఇశ్రాయేలీయులు భయంతో హడలిపోతున్నారు. అలాంటి పరిస్థితుల్లో 'వాడితో నేను తలపడ్తాను' అంటూ ధైర్యంతో నవయువకుడైన దావీదు ముందుకు వచ్చాడు. కాని 'నీవు బాలుడివి, యుద్ధ విద్యలు రావు, నీకు చేతకాదు' అంటూ సౌలు రాజు అతన్ని నిరుత్సాహపర్చాడు. అయితే దేవుని నామాన్ని దూషించే వాడిని దేవుని సహాయంతోనే దావీదు ఎదుర్కొన్నాడు. కత్తులు, బళ్లేలు, ఈటెలు వంటి మారణాయుధాలు ధరించి రంకెలు వేస్తున్న గొల్యాతును, వాటి వాడకం కూడా తెలియని దావీదు, ఒక చిన్న గులకరాయితో నేలకూల్చాడు. దేవుని ప్రజలకు ఆ విధంగా అనూహ్యమైన విజయాన్ని సాధించి పెట్టాడు.

మనల్ని సవాలు చేసే, అవమానపర్చే గొల్యాతులాంటి పరిస్థితుల్ని, సమస్యల్ని ప్రతి విశ్వాసి ఎదుర్కొంటాడు, అలాంటప్పుడు, వాటిని ఎదుర్కొనడానికి మారణాయుధాలుంటే బావుండునని భావించవద్దు. దేవుడు మీ చేతిలో పెట్టిన గులకరాళ్ళవంటి పరిమితమైన వనరులు, శక్తియుక్తులే ఆసమయంలో మహాయుధాలవుతాయి. మారణాయుధాలు ధరించటం, అధికార దర్పాన్ని ప్రదర్శించడం, సవాళ్ళు చేయడం ఇవన్నీ శత్రువు చేసే శుష్క విన్యాసాలు. అతని బలహీనతకు అవి స్పష్టమైన నిదర్శనాలు. మన ప్రధాన శత్రువైన సాతాను లక్షణాలివి. పెడబబ్బలతో లేనిది ఉన్నట్టుగా భ్రమపెట్టి చూపించే చావు తెలివితేటలతో, కండబలంతో, అధికార దర్పంతో వాడు మనల్ని హడలెత్తించడానికి, శాసించడానికి, కట్టడిచేయడానికి ప్రయత్నిస్తాడు. అయితే అంతటి వాడిని ఎలా ఎదుర్కోవాలి? అన్న భావనతో బలహీనపడే బదులు జీవంగల దేవుని ముందు వాడెంత? అనే దృక్పథాన్ని అలవర్చుకోవడమే ప్రతి విశ్వాసీ చేయవలసిన పని. ప్రతి అవరోధంపైన, ప్రతికూల పరిస్థితి పైన విజయం సాధించడానికి విశ్వాసి అనుసరించవలసిన వ్యూహం ఇది. మన శత్రువు మనకంటే బలాఢ్యుడైతే కావచ్చు కాని మనం నమ్ముతున్న దేవుని కంటే బలాఢ్యుడు ఈ లోకంలో ఎవరూ లేరు. అందుకే మన చేతిలోని గులకరాయి అతి చిన్నదే అయినా అది దేవుడనుగ్రహించిన మహా సాధనమని గ్రహించిన రోజున దానితోనే దేవుడు మనకు విజయమనుగ్రహిస్తాడు. రోమా ప్రభుత్వం నుంచి, ఛాందసులైన యూదుల నుంచి ఆనాడు భయంకరమైన శ్రమను ఎదుర్కొంటున్న దేవుని విశ్వాసులకు పౌలు భక్తుడు 'మనలను ప్రేమించిన వాని ద్వారా వీటన్నిటిలో అత్యధికమైన విజయం పొందుతున్నాం (రోమా 8:37)' అని ధైర్యం చెబుతాడు. అందుకే అంతిమ విజయం ఎప్పుడూ దేవుని ప్రజలదే!!

# పాస్టర్ అబ్రహాము గార్కి కృతజ్ఞతలు



సంగారెడ్డి, తెలంగాణ : పాస్టర్ అబ్రహాము గారు 'క్రైస్తవనాడు' పేపరు ఎడిటరైన బ్రదర్ వై.కనకరాజు గార్కి 'రెఫరెన్సులుగల పరిశుద్ధ గ్రంథాన్ని' మరియు 'తెలుగు బైబిలు నిఘంటువు'లను బహుకరించారు. అందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు ఎడిటర్ వై.కనకరాజుగారు. పాస్టర్ అబ్రహాంగారు పరిశుద్ధ గ్రంథాన్ని బహుకరిస్తూ దానిపై నా గురించి **'టు హానర్ ఎ క్రిస్టియన్ రెవల్యూషనరీ'** అని వ్రాసారు. దాన్నిబట్టి వారికి నాపైగల నమ్మకాన్ని వమ్ముచేయకుండేందుకు ప్రయత్నిస్తానన్నారు. అలాగే వారి అభిమానాన్ని సదాకాలం గుర్తుంచుకొంటానన్నారు మన ఎడిటర్. పాస్టర్ అబ్రహాముగారు, వారి కుటుంబాలు అందిస్తున్న ప్రార్థనా సహకారాలనుబట్టి వారికి కృతజ్ఞతలు తెలిపారు బ్రదర్ వై.కనకరాజు కుటుంబీకులు. పాస్టర్ అబ్రహాము గారు హైద్రాబాద్‌లో యుపిఎఫ్ ద్వారా సేవ చేస్తున్న సహోదరి జాయ్ చెరియన్ గార్కి స్వయాన అన్నయ్య. పాస్టర్ అబ్రహాము గారి కుమార్తె సిస్టర్ రేచల్ ఆలీస్ ఫిల్‌బర్ట్‌గారు సంగారెడ్డిలో కంఫర్ట్ ఇన్ క్రైస్ట్ చర్చ్ కాపరిగా సేవలందించడమేగాక స్థానిక బ్యాంక్‌లో అధికారిణిగానూ పనిచేస్తున్నారు.

– 'క్రైస్తవనాడు' ప్రత్యేక ప్రతినిధి, తెలంగాణ రాష్ట్రం.

## క్రీస్తుశకం 2018లో 'క్రైస్తవనాడు' పేపర్లలో ప్రత్యేక కథనాలు చదవండి.. సత్యాసత్యాలు ఎరగండి!




ప్రవీణ్, షారోన్ దంపతులు మోసపోయారా?!

పిజె స్టీఫెన్‌పాల్ దుర్బోధలు చేస్తున్నారా?





పి.ఐజక్ ప్రార్థన ఖరీదెంత?

రంజిత్ ఓఫీర్ అబద్ధాలు.. భుజానకెత్తుకుంటున్న ఓఫిరిస్టులు?!






విజయకుమార్ & విజయ ప్రసాద్ రెడ్డిల ధోరణి క్రైస్తవ్యానికి కీడా? మేలా?

"యెహోవా ఆలోచన సదాకాలము నిలుచును, ఆయన సంకల్పములు తరతరములకు ఉండును . కీర్తన 33: 11

ఉత్తర సర్కారుల బాప్టిస్టు సంఘముల
సాంవత్సరిక మహాసభ ఆహ్వానము
సి.బి.సి.యన్.సి -రి.నెం.16/48-49
( C.B.C.N.C-Convention of Baptist Chuerches of the Circars )
63వ మహాసభ
ఆహ్వానము

అవనగడ్డ నుండి సోంపేట వరకు విస్తరిచిన ఉత్తర బాప్టిస్టు సంఘముల మహాసభ సభ్య సంఘములకు అనుబంధ సంస్థలకు క్రీస్తుప్రేమతో ఎ.డి.కె.జాన్, కార్యదర్శి.సి.బి.సి.యన్.సి పంపు ఆహ్వానము.
క్రీస్తు నందు ప్రియ బాప్టిస్టు సంఘకాపరులారా, పెద్దలారా, దైవజ్ఞాన ప్రభోదకులారా , సోదరీ సోదరులారా !
దేవుని ప్రేమ పూర్వక వాగ్దానమును బట్టి సభ్య సంఘ రాయబారులను మరియు సంస్థల ప్రతినిధులను ప్రభువు నామములో నూతన సంవత్సర 2018 శుభాకాంక్షలతో ఆహ్వానించుచున్నాము.
దేవుని కృపవలన 2004 సం॥లో విశాఖపట్నం జిల్లాలో గౌ॥వ 4వ అదనపు జిల్లా జడ్జివారికోర్టులో వేయబడిన O.P.No.13/2004 లో I.A.No.25/2004 ద్వారా అపాయింట్ చేసిన అడ్వకేట్ కమీషనర్ ఆధ్వర్యములో జరుపబడిన మహా సభలో ఎన్నిక కాబడిన కార్యవర్గం మహా సభ నిర్వహణ విషయములో జిల్లా కోర్టునుండి గౌ॥వ హైకోర్టు మరియు అత్యున్నత న్యాయస్థానము సుప్రీమ్ కోర్టు S.L.P.No.3215/2010 న్యాయస్థాన తీర్పు తేది. 16-08-2017 న గౌ॥వ సుప్రీమ్ కోర్టు లో జడ్జిమెంట్ 2004 విశాఖ జిల్లా కోర్టులో వేయబడిన O.P.No.13/2004 పైన అనుకూలముగా జడ్జిమెంట్ వచ్చినది. 2004 నుండి 2017 వరకు క్రమము తప్పకుండా ప్రతి సం॥ఆయా ప్రదేశములలో గల బాప్టిస్టు సంఘములలో మహా సభ లు ఆత్మీయముగా జరిగియున్నవని తెలియజేయుచున్నాము .
అట్లే ఈ 2018లో జరుగనైయున్న 63వ మహాసభకు సభ్య సంఘములన్నీ మహాసభ నిబంధనావళి ననుసరించి ఎప్పటివలె రాయబారులను పంపమనవి. మన మహాసభ నిబంధనావళి ననుసరించి కార్యక్రమములు నిర్వహించబడును. వసతి మరియు భోజన సదుపాయములు ఏర్పాటు చేయబడును. వ్యక్తిగత బెడ్డింగ్ తెచ్చుకొనవలసినదిగా మనవి చేయుచున్నాము. బైబిలు, కీర్తనల పుస్తకము, నోట్ బుక్ తెచ్చుకొనవలసిందిగా మనవి చేయుచున్నాము.

శ్రీ వి.విజయ్‌కుమార్ గారు, అధ్యక్షులు -.సి.బి.సి.యన్.సి
శ్రీ జి.హెరాల్డ్ విలియమ్స్ గారు, కోశాధికారి -.సి.బి.సి.యన్.సి
ఎ.డి.కె.జాన్ ప్రోగ్రామ్ కన్వీనర్, కార్యదర్శి-.సి.బి.సి.యన్.సి, సెల్:96422 47807

2018 జనవరి 1-15 క్రైస్తవనాడు ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక 

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక





బ్రదర్ వై కనకరాజు (హోలీ బైబ్లిసిస్ట్)

## సత్యముంటే..?!

ప్రస్తుతం క్రైస్తవలోకంలో విపరీత పోకడలు కనబడుతున్నాయి. సేవకులమంటూ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకొంటున్నారు. విమర్శించిన వీరి జీవమెలా ఉందని పరికిస్తే అంతకు మించిన డొల్లతనం కనబడుట విడ్డూరం. బతుకులో సంపాదన యావే అధికం. ఆ సంపాదన కూడా వారిని గుడ్డిగా నమ్మిన వారిస్తున్నదే. అలాంటి సంపాదనతో విలాసాలు ఆ యా బోధకుల్లో కనబడుట బహుచోద్యం. విలాసాల్లో వస్త్రధారణతో మొదలై.. కార్లు షికార్లు, సంఘం నిర్మాణాల పేరట సొంత బిల్డింగులు కట్టుట, స్థలాలు ఎకరాలు కొద్దీ కొనడం లాంటివెన్నో! అవన్నీ విపరీత పోకడలే సుమా! అలా సొంతాస్తులు కూర్చుకోవడమేగాక అవన్నీ సేవకోసమే అని నమ్మించడం, వారినే గుడ్డిగా అనుసరించేవారు దాన్ని నమ్మడం చూస్తుంటే ఆశ్చర్యం కలగకమానదు. సేవలో యథార్థత అనేకమందిలో కనబడట్లేదన్నది వింటున్నాం. సేవంతా లోపాయికారితనమే. అంతా గూఢమే! యేసు పరిచర్య అంతా బహిరంగమేనన్నది పరిశుద్ధ గ్రంథ సాక్ష్యం. మరి నేడు సేవకులమని చెప్పుకునే అనేకమంది ఎప్పుడు ఎక్కడుంటారో, ఎక్కడెక్కడికి వెళ్తుంటారో కూడా తెలియదు. కొన్నిసార్లు వారెక్కడికి వెళ్లింది వారి దగ్గర పనిచేస్తున్న వారికే కాదుగాని వారి కుటుంబీకులకూ తెలియకపోవడం విచిత్రం! మీలోను ఎందరికో ఇలాంటి సేవకులు(?) కనబడే ఉంటారు. యేసు చెప్పినట్లు బతకడానికి ప్రయత్నించే యథార్థవంతులు లేకపోలేదు. వారిలో 'సత్యము'ను ఇతరులు తేటగా చూడగలరు. **'సత్యమును కలిగున్నవారిని ఎవరూ ఏమీ అనలేరు.. వారిపై ఏ కువిమర్శ చేయనూ లేరు'.** అలాంటి వారిని గుర్తించి సహకరించే విశ్వాసులే తక్కువయ్యారు. అలాంటి విశ్వాసుల సంఖ్య పెరగాలన్న ప్రార్థన మన కుటుంబ ప్రార్థనాంశాల్లో తప్పక చోటుచేసుకోవాలన్నది పెద్దల మాట.. హితవు కూడాను! హితోక్తులు వినుట శ్రేయస్కరం!

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** **అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్**

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C*** **: 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**

చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!



రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

# దేవుని జ్ఞానం – మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



## దేహం మట్టితో చేసిందా?

నేడు మనిషి తన ఆలోచనలతో ఎన్నో ఉపయోగకరమైనవి, అలాగే హానికరమైనవి ఆవిష్కరిస్తున్నాడు. ఉపయోగకరమైనవి ఎన్నైతే ఉన్నాయో అందుకు ధీటుగానే హానికల్గించేవి కూడా ఉన్నాయి. చివరకు మనిషే నాశనపాత్రుడై మానవ బాంబు రూపంలో విధ్వంసాలు సృష్టిస్తున్నాడు. ఇటువంటివన్నీ పుట్టేది ఆలోచనలోనే. మనిషి ఆలోచనే అభివృద్ధికైనా, నాశనానికైనా ప్రధానమైనది. సాధారణంగా ఆలోచన 'బుర్ర'లోనే పుడుతుందని అనుకుంటారు. ఏ పనైనా సఫలీకృతంకాకపోతే 'మట్టిబుర్ర', 'మతిమరుపుబుర్ర'ని అనేకరకాలుగా తిట్టుకొనుట చూస్తున్నాం, వింటున్నాం. నిజంగా మనిషి 'బుర్ర' మట్టైతే పైన చెప్పబడిన ఆవిష్కరణలు జరుగుతాయా? దేవుడు ప్రారంభ నరుని మట్టితో చేసారని, నరునినుండి తీయబడిన ఎముకతో స్త్రీ చేయబడిందని పరిశుద్ధ గ్రంథం చెబుతుంది. ఆ తర్వాత ప్రతివారు వారినుండే పుడుతున్నారని చెబుతుంది. ఇది దేవుడు మానవజన్మకు పెట్టిన క్రమమది. టెస్ట్‌ట్యూబ్‌ల ద్వారా పుట్టించేందుకైనా మనిషి అవసరం తప్పనిసరి. చనిపోయిన తరువాత శరీరం శవంగా మారి మట్టైపోతుందనీ పరిశుద్ధ గ్రంథంలో వ్రాయబడింది. పరిశుద్ధ గ్రంథం చెప్పిందే సత్యం. కాని మనిషి జీవించినంతవరకు శరీరం ఓ గొప్ప అద్భుతం. ఎందుకంటే అందున్న దేవుని ఆత్మ వర్ణనాతీతం. ఇది తెలియని కొందరు బ్రతికి ఉన్నా చనిపోయినా మనిషి దేహం మట్టేనని అంటారు. వారిని అవివేకులుగా భావించక వారికి వివేకంతో విశదీకరించాలి. అదెలాగో చదవండి..

చెట్టుతో కాగితాన్ని తయారుచేస్తారు కదా. తయారైయ్యాక కాగితాన్ని కాగితమని అంటామే గాని చెట్టునుండి వచ్చింది కదాయని చెట్టు అనము. అలా పిలుచుట హాస్యాస్పదంగా ఉంటుంది. ఇలాంటి ఉదాహరణలు కోకొల్లలు.

కాబట్టి దేనినుండి ఏది తయారైందో తెలుసుకొనుట తప్పులేదు కాని ఎందుకు తయారైందో తద్వారా మనకున్న అవసరాలేంటన్నదని గ్రహించుటే ముఖ్యం. కాబట్టి మనిషి వృద్ధిచేసిన టెక్నాలజీని ఉపయోగించుకోవాలి. సమాజశ్రేయస్సు నిమిత్తం మరిన్ని ఆలోచనలు కలగాలని దేవునిని వేడాలి. ఎందుకంటే ఆశీర్వాదాలోచనలు పుట్టించుట దేవుని చిత్తం. దైవపూరితమైన ఆలోచనలు లేకే నేడు లోకాన దుశ్చర్యలు జరుగుతున్నాయి. కడకు వారి దేహంతోనే అనేకులను మట్టుపెడుతున్నారు. నిజంగా దేవుని ఆత్మ నివసించే దేహం కలిగున్నారని వారు ఎరిగుంటే అలా చేయలేరు. దేహం విలువ తెలుసుకొని దేవునికి మహిమార్థంగా లోకాన బ్రతుకుతారు.

మానవ దేహం విలువ తెలుసుకుంటే దేవునికి మహిమార్థంగా బ్రతికేస్తారా? అనే ఆలోచన మీకు కలగొచ్చు. అవుననే అంటాను. అదెలాగో చెప్తున్నా చదవండి...

ఏదైనా వస్తువు కష్టార్జితంతో కొనుక్కొని ధ్వంసం చేయగలమా? చేయలేంగదా. దానిని ఎక్కడపెట్టాలో నిర్ణయించుకొని, అందరి దృష్టి దాని మీద పడి, దాని గూర్చి చర్చించుకోవాలని ఆలోచిస్తాం. అలాగే దేహం విలువ తెలిసిన వారు దానిని గాయపర్చుకోవడం, నాశనం చేసుకోవడంలాంటి దుశ్చర్యలకు పూనుకోరు. ఎదుటివారిని అలా చేయనివ్వరు. ఇది ముమ్మాటికి నిజం. అలా ఎవరాలోచిస్తారో వారిపై దేవుని దృష్టి వెంటనే కేంద్రీకృతమౌతుంది. దేవునిచే ప్రేమించబడతారు. దేవుడు ఒక్కడే. ఆయనే మనకు తండ్రి. మీ దేవుడు మా దేవుడు అనే తారతమ్యాలు, కులమత బేధాలు మనుష్యులకు తప్ప దేవునికి లేవు. కాబట్టి ఆయన అందరిని ప్రేమిస్తారు. ఆ ప్రేమతో అందర్ని సక్రమమార్గాన నడుపుతారు.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601, 9866113513

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9346960601

క్రైస్తవ విశ్వాసులైన
కాపు, కమ్మ, రెడ్డి, బ్రాహ్మణ, వైశ్య, బి.సి. తదితర
కులాల వివాహ సంబంధాల కోసం
సంప్రదించండి : కె.ఏడుకొండల రెడ్డి, నెల్లూరు.
ఫోన్ : 9440649277

ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్
కంచరపాలెం, విశాఖపట్నం.



క్రిస్మస్ & నూతన సంవత్సర
శుభాకాంక్షలు
- సంఘ పెద్దలు మరియు విశ్వాసులు



Rev.Dr.B.SAMUEL (SAM DAVID) Pastor
Sri G.HERALD WILLIAM President
Rev.M.P.SOLOMON RAJ Secretary
Sri Ch.ANANDA RAO Treasurer
Rev.D.PRABHUDAS Vice - President
Sri Ch.PERUMALLA RAJU Joint Secretary
Sri D.KIRAN KUMAR Joint Treasurer

# క్రీస్తుశకం 2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు

## కేంద్రమంత్రి అశోక్ గజపతి రాజు ప్రత్యేక అతిథిగా.. సిమ్స్ చర్చ్ క్రిస్మస్



**విజయనగరం :** స్థానిక ఎం జి రోడ్‌నందున్న 'సిమ్స్ ప్లాటినం బాప్టిస్ట్ చర్చ్' గత నెల్లోనే వార్షికోత్సవం జరుపుకున్న సంగతి పాఠకులకు తెలిసిందే. ఈనెల క్రిస్మస్ సందర్భంగా అనేక కార్యక్రమాలను సంఘం నిర్వహించింది. అందు 'మెస్సియామార్చ్' ఒకటి. ఈ కార్యక్రమం ద్వారా సంఘ కాపరి రెవ.ఎం.జోసఫ్ ప్రకాశ్ విజయనగర పుర వీధుల్లో ఊరేగింపుగావిస్తూ సువార్త ప్రకటించారు.

క్రిస్మస్ సందర్భంగా సంఘంలో కొందరు బాప్తిస్మాలు తీసుకున్నారు. ఇలా బాప్తిస్మాలిచ్చుట 'సిమ్స్'లో ప్రతి సందర్భంలోనూ కొనసాగుతుంటాయి. క్రిస్మస్‌నాడు సంఘారాధనలో కేంద్ర విమానయానశాఖా మంత్రి అశోక్ గజపతిరాజు పాల్గొన్నారు. కేక్ కటింగ్ చేసారు. సంఘస్తులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తును గురించి చెబుతూ కొనియాడారు. సిమ్స్ సంఘం విజయనగరంలో ఎన్నో కార్యక్రమాలు చేస్తూనే ఉంటుంది. అన్ని కార్యక్రమాలూ చేయడమేగాక అనేకులకు సహాయసహకారాలందిస్తూనే ఉంటుంది. అందుక్కారణం - సంఘానికి సెక్రటరీగా సేవలందిస్తున్న 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్ అని చెప్పకతప్పదంటారు స్థానిక కాపర్లు, విశ్వాసులు. అటువంటి సాక్ష్యాన్నే విజయనగర, పరిసర ప్రాంత ఇతర సంఘాల పాస్టర్లు, విశ్వాసులూ ఇస్తుంటారు. కార్యక్రమాలెన్ని జరుగుతున్నా ప్రతి దాన్నీ 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్ ఇచ్చే సూచనలను అనుక్షణం అమలుచేస్తూ దిగ్విజయంగా జరిగేట్లు చూస్తుంటారు సంఘ ట్రెజరర్ రెవ.ఎం.ఎ.నాయుడు. సంఘపెద్దలు, విశ్వాసులు కూడా సంఘ కార్యక్రమాల్లో ఆనందోత్సాహాలతో పాల్గొంటుంటారు.. ప్రార్థిస్తుంటారు! సంఘమంతా ఆనందోత్సాహాలతో నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికింది.


బాప్తిస్మాలిస్తున్న సంఘకాపరి రెవ.ఎం.జోసఫ్ ప్రకాశ్


సంఘస్తులతో క్రిస్మస్ సంతోషాన్ని పంచుకుంటున్న కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు







విజయనగర పుర వీధులో సువార్త ప్రకటిస్తూ 'మెస్సియా మార్చ్' కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహించిన సిమ్స్ ప్లాటినం బాప్టిస్ట్ చర్చ్. సంఘ కాపరి రెవ.ఎం.జోసఫ్ ప్రకాశ్, సెక్రటరీ డా.ఆర్.ఎస్.జాన్, ఒంటెపై వేషధారణలో ట్రెజరర్ ఎం.ఎ.నాయుడు, సంఘ పెద్దలు మరియు విశ్వాసులు

క్రీ.శ. 2018
నూతన సంవత్సర శుభాకాంక్షలు
QMB Church Resapuvanipalem Visakhapatnam





**కూర్చున్నవారు (ఎడమవైపు నుంచి) :** సి.హెచ్.కుమార్ ప్రకాశ్ (సెక్రటరి), రెవ.జి.ఐజియా (పాస్టర్), టి.ఐజక్ (ప్రెసిడెంట్), హెచ్.ప్రేమ్‌కుమార్ (పాస్టర్ ), ఎం.డి.వి.ప్రసాద్ (ట్రెజరర్), **నిల్చున్నవారు (ఎడమవైపు నుంచి) :** కె.ఇశ్రాయేలు (వైస్ ప్రెసిడెంట్), బి.వి.ప్రసన్నకుమార్ (కౌన్సిల్ మెంబర్), బి.రాజారావు (జాయింట్ ట్రెజరర్), కీ.శే. కె.దేవసహాయం (కౌన్సిల్ మెంబర్), ఎస్.సాల్మన్ విజయ్‌కుమార్ (కౌన్సిల్ మెంబర్), జి.జాన్ సుధాకర్ (జాయింట్ సెక్రటరీ), జి.భాస్కర రావు & టి.ఆశీర్వాదం (కౌన్సిల్ మెంబర్లు).

### ప్రభువునందు నిద్రించిన సంఘ పెద్ద శ్రీ కె.దేవసహాయం గార్కి నివాళి!



సంఘపెద్దలు శ్రీ కె.దేవసహాయం గారు 2017 అక్టోబర్ 23వ తేదీన ప్రభువునందు నిద్రించారు. వీరు క్యుయంబి సంఘానికెన్నో సేవలందించారు. పదవులూ నిర్వహించారు. ప్రస్తుతం నూతనంగా కనబడుతున్న సంఘంయొక్క నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించారు. సంఘం తరపున అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ.. అవసరాలకై వచ్చేవారికి ఎన్నోరకాలుగా సహాయ సహకారాలందించేవారన్న సాక్ష్యం పొందారు. సంఘ క్షేమాభివృద్ధికై అహరహం శ్రమించే వారు ఇకలేరన్న సంగతి విశాఖ బాప్టిస్టులకు విస్మయాన్ని కలిగించింది. వారు విడచి వెళ్లిన కుటుంబ ఆదరణకై ప్రార్థనలు చేసారు సంఘ కాపరి రెవ.డా.ఐజియా మరియు సంఘ పెద్దలు, విశ్వాసులు. ఎంతైనా ఆయన లేని లోటు పూడ్చలేనిదంటూ విచారం వ్యక్తం చేస్తున్నారు ఆయన్నెరిగిన ఇతర సంఘాల వారు.

*('క్రైస్తవనాడు' పేపరుకు ఈ వార్త ఆలస్యంగా అందిందని తెలుపుటకు చింతిస్తున్నాం - ఎడిటర్)*

## 8వ, వార్షిక ఆదరణ పండుగ


పాస్టర్ రాజేష్ ఆనంద్

**డిసెంబర్ 2-5, సంగారెడ్డి, తెలంగాణ :** స్థానిక కంఫర్ట్ ఇన్ క్రైస్ట్ చర్చ్‌లో పాస్టర్ ఎ.అబ్రహాము, పాస్టర్ రేచల్ అలీస్ ఫిల్‌బర్ట్ నిర్వాహణలో 8వ, వార్షికోత్సవ ఆదరణ పండుగ జరిగింది. నాలుగు రోజులపాటు జరిగిన వేడుకలో ప్రసంగించేందుకు ఢిల్లీ నుంచి పాస్టర్ రాజేష్ ఆనంద్ విచ్చేసారు. హైద్రాబాద్ యుపిఎఫ్ సంస్థ పేరట పరిచర్య చేస్తున్న సహోదరి జాయ్ చెరియన్ చివరి రోజున వాక్యమందించారు.

ప్రతిరోజు సాయంత్రం వేళల్లో జరిగిన ఈ వేడుకలో పరిసర ప్రాంత సేవకులు, క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు. అందరికీ భోజన సదుపాయాలు చేసారు సిస్టర్ రేచల్ అలీస్ ఫిల్‌బర్ట్ మరియు వారి సంఘస్తులు సహకరించారు. ప్రతియేటా జరిపే ఈ కార్యక్రమాలు వారి సేవా భారాన్ని చెప్పకనే చెబుతాయి. అందుకు వారెంతగానో ప్రార్థనాపూర్వకంగా ఉంటారు. వారి నడిపింపుకు తగ్గట్టే కంఫర్ట్ ఇన్ క్రైస్ట్ చర్చ్ విశ్వాసులూ ఉంటారు.


సహోదరి డా.జాయ్ చెరియన్





పాస్టర్ ఎ.అబ్రహాము మరియు వారి కుమార్తె సిస్టర్ రేచల్ అలీస్ ఫిల్‌బర్ట్





## క్యాంపస్ క్రిస్మస్

**తగరపువలస, విశాఖ :** స్థానిక లక్ష్మిపురంలోనున్న షాలోమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, క్రైస్ట్ కేర్ ఎన్ క్యూర్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ ఎం.మోహనరావు ఈ యేడూ డిసెంబర్ 22వ, తేదీన 'క్యాంపస్ క్రిస్మస్' జరిపారు. బిషప్ ఎం.ఎ.పాల్ వాక్యమందించారు. స్థానిక రాజకీయ నాయకులు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మరియు ఎంపిటిసి అయిన వెంకట అప్పలనాయుడు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. విశాఖ, విజయ నగరాల్లోనున్న ప్రముఖ సేవకులు వేదికనలంకరించారు. ఆరిలోవ ఫెలోషిప్ అధ్యక్షులు రెవ.జార్జిబాబు సహకరించారు. ఏర్పాట్లను ఆద్యంతం పర్యవేక్షిస్తూ ఘనంగా చేసారు బిషప్ ఎం.మోహనరావు. స్కూల్ టీచర్లకు నూతన వస్త్రాలు బహుకరించారు. అలాగే హాజరైన సేవకులందరికీ వస్త్రాలు పంపిణీ చేసారు. క్యాంపస్ క్రిస్మస్‌కు హాజరైన స్కూలు పిల్లలు వారి తలిదండ్రులకు, సేవకులకు పరిసర ప్రాంతీయులందరికి భోజన ఏర్పాట్లు చేసారు.



క్రిస్మస్ శుభాకాంక్షలందిస్తున్న బిషప్ ఎం.మోహనరావు


బిషప్ ఎం.ఎ.పాల్




టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మరియు ఎంపిటిసి వెంకట అప్పలనాయుడు

స్కూలు విద్యార్థులతోబాటు హాజరైన తలిదండ్రులు, సేవకులు

2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు
మన్నా చర్చ్ గాజువాక, విశాఖపట్నం.



బిషప్ పి.పీటర్ & ఫ్యామిలీ



## బిషప్ కె.ఆర్.సింగ్ రెవ.డా.కె.డేవిడ్ విక్టర్ లకు లాయర్ నోటీసు?!

(పూర్తి వివరాలు తదుపరి 'క్రైస్తవనాడు' పేపర్లలో)



# మూర్ఖప్రవర్తన



డా.జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైద్రాబాద్)

**మూ**ర్ఖప్రవర్తన, మొండితనము, కఠినత్వము అనునవి విశ్వాసులకు తగవు. కాబట్టి నీ హృదయములో నుండి మూర్ఖపు తలంపులు మూర్ఖ స్వభావము తొలగించుకోవాలి. మూర్ఖమైన మాటలు నీ నోటికి రానీయకూడదు. మూర్ఖముగా ప్రవర్తించేవారు కుటుంబములలో, సంఘములలో, ఉద్యోగ స్థలములలో ఎదురవుతూనే ఉంటారు. కొంత మంది స్త్రీలు మోటు భర్తలతో కాపురము చేస్తారు. కొందరు పిల్లలు మూర్ఖమైన స్వభావము కలిగి తల్లిదండ్రుల మాట వినరు. ఇటువంటి మూర్ఖులను జయించాలి, వారిని సక్రమమైన మార్గములోకి తీసుకురావాలంటే మనకు మార్గము యేసే. 'యేసు – నేనే మార్గము సత్యము జీవమునై' యున్నానని చెప్పాడు కాబట్టి మనము జీవితాంతము యేసును పోలి నడుచుకోవాలి. ప్రభువు ఎప్పుడూ మూర్ఖముగా ప్రవర్తించలేదు. మూర్ఖుల మధ్యలో కూడ ఆయన తన సహనము కోల్పోకుండా ఎంతో దయతో ప్రవర్తించాడు. నిందించబడ్డాడు, హింసించబడ్డాడు, బాధింపబడినను తన నోరు తెరవలేదు. పాపాత్ములు తనకు వ్యతిరేకంగా చేసిన తిరస్కారమంతా మౌనముగా భరించాడు. కాబట్టి ఆయన పిల్లలముగా మనము మూర్ఖముగా మనము మూర్ఖమైన వక్రజనము మధ్య జీవవాక్యమును పట్టుకొని జ్యోతులవలె వెలగాలి. మన జీవితములద్వారా ఆయన నామము మహిమపరచబడాలి. కాని మన ద్వారా దేవుని నామము దూషించబడకూడదు.

ఇశ్రాయేలు ప్రజలు దేవుడు చేసిన మేలులన్నిటిని అనుభవిస్తూ, వెంట వెంటనే మరచిపోతున్నారు. శ్రమరాగానే తిరిగి దేవుని మీద దేవుడేర్పరుచుకొనిన నాయకుల మీద సణుగుతున్నారు. మూర్ఖపు మాటలు మాట్లాడుతున్నారు. తిరుగబడుతున్నారు. ఇశ్రాయేలు ప్రజలకు మెడవంచని జనాంగమని పేరు.

'నా మాటలు మీరు అంగీకరించినయెడల నేను మీకు దేవుడనై యుందును మీరు నాకు జనులైయుందురు; మీకు క్షేమము కలుగునట్లు నేను మీకాజ్ఞాపించుచున్న మార్గమంతటియందు మీరు నడుచుకొనుడి. అయితే వారు వినకపోయిరి, చెవియొగ్గకుండిరి, ముందుకు సాగక వెనుకదీయుచు తమ ఆలోచనలనుబట్టి తమ దుష్ట హృదయకాఠిన్యము ననుసరించి నడుచుచు వచ్చిరి. మీ పితరులు ఐగుప్తు దేశములో నుండి బయలుదేరి వచ్చిన దినము మొదలుకొని నేటివరకు మీరు వెనుకదీయుచు వచ్చినవారే; నేను అనుదినము పెందలకడ లేచి ప్రవక్తలైన నా సేవకులనందరిని మీ యొద్దకు పంపుచు వచ్చితిని. వారు నా మాట వినకయున్నారు. చెవి యొగ్గకయున్నారు. తమ మెడను వంచక మనస్సును కఠినపరచుకొనుచున్నారు; వారు తమ పితరులకంటె మరి దుష్టులైరి.' – యిర్మియా 7:23-26 **7**లో

# సెమీ క్రిస్మస్ వేడుక



బిషప్ కె.ఆర్.సింగ్



జయపాల్

<u>డిసెంబర్ 21, విశాఖపట్నం :</u> ఎయిర్‌పోర్ట్ సంఘస్తులు ఆర్గనైజర్స్‌గా స్థానిక ఆర్ అండ్ బి జంక్షన్‌లోనున్న ఉడా కమ్యూనిటీ హాల్‌లో సెమీ క్రిస్మస్ వేడుక జరిపారు. స్థానిక బిషప్ కె.ఆర్.సింగ్ వాక్యసందేశమిచ్చారు. విశాఖపట్నం రుద్రవారివీధిలోనున్న ఆంధ్రా బాప్టిస్ట్ సంఘ కాపరి రెవ.డా.కె.డేవిడ్ విక్టర్ కేక్ కటింగ్.. ముగింపు ప్రార్థన చేసేందుకొచ్చారు. కార్యక్రమానంతరం భోజన ఏర్పాట్లు చేసారు నిర్వాహకులు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ భుజంగరావు, సెక్రటరీగా జయపాల్, ట్రెజరర్‌గా సైమన్ అందరికీ పరిచయంగావించబడ్డారు. వై.బాబూరావు, రాణి రాజశేఖర్‌లు కార్యక్రమాలను ఆద్యంతం పర్యవేక్షించారు. బీదలకు చీరలు పంపిణీచేసారు.

రెవ.డా.కె.డేవిడ్ విక్టర్





# మరో సంవత్సరంలో మన ప్రవేశం!



బిషప్.ఎం.ఎ.పాల్

బిషప్ ఎం.ఎ.పాల్‌గారు విశాఖ క్రైస్తవ పెద్దల్లో ప్రముఖులు. 80వ, దశకం దగ్గరపడుతున్నా అలా కనబడరు. అందుక్కారణం - ప్రార్థన, దేవుని వాక్య ధ్యానం మరియు తనయొద్దకు వచ్చే వారితో ఆ వాక్య భావాన్ని పంచుకునే విధానమే అంటారు ఆయన్నెరిగినవారు. సేవలో నిరంతర ప్రయాణాల్లోనే ఉన్నా.. వాక్యంలో గూఢమైన విషయాలను రాస్తూనే ఉంటారు. తనయొద్దకొచ్చే వారికి హార్థికంగా.. ఆర్థికంగానైనా సహకరించక ఉండలేరు. దశాబ్దాలుగా ఆయన ఎందర్నో క్రీస్తుకి శిష్యుల్నిగా తయారుచేసారు. ఆ శిష్యులు విశాఖలోనేగాక ఇతర జిల్లాలు, రాష్ట్రాలు దాటి సేవచేస్తున్నారు. కొందరైతే విదేశాల్లోనూ సేవలందిస్తున్నారని వింటుంటాం. వారంతా ఆయన్నెంతో ప్రేమిస్తారు. అనేక సందర్భాల్లో ఆయన యొద్దకొచ్చి ప్రార్థనలు చేయించుకుంటారు. తిరిగి ఆయనకే కానుకలు ఇస్తుంటారు. ఒకప్పుడు తీసుకున్న వారు ఇచ్చే స్థితికి ఎదిగేట్లు చేసిన బిషప్ ఎం.ఎ.పాల్‌గారి సేవలు, సేవకులు.. విశ్వాసుల యెడల ఆయన చూపే ప్రేమ ఇతరులకు మాదిరిగా నిలుస్తుందంటుంటారు విశాఖలోనున్న కాపర్లు మరియు విశ్వాసులు. సేవలో దేశ విదేశాలు తిరుగుతున్నా.. వారిని ఎక్కడ ఎవరు కలిసినా వారి యోగక్షేమాలు విచారించి తనవంతు సహకారమందిస్తారు మా ఎం.ఎ.పాల్‌గారు అన్న సాక్ష్యాన్ని అనేకులయొద్ద పొందారు. ఇటువంటి సాక్ష్యం కలిగి చేసే సేవ మరెందర్నో పురిగొల్పుతుందన్నది సత్యదూరంకాదు. అటువంటి పెద్దల గురించి ప్రార్థించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గతేడాది డిసెంబరు 31వ తేదీన, ఈ యేడాది డిసెంబర్ 30వ, తేదీన ఆయన చేసిన ప్రసంగంలో కొన్ని ముఖ్యాంశాలు పాఠకులకు అందిస్తున్నాం. చదవండి, చదివించండి, ఇతరులతో పంచుకోవాలని కోరుతున్నాం.

## 31 డిసెంబర్ 2016 పరిచర్య చేసేది ఎవరు.. చేయించేది ఎవరు?

● బిషప్ ఎం.ఎ.పాల్ ప్రసంగంలో – ఓసారి దేవునికోసం నేనేమైనా చేయాలనుకున్నాను. వెంటనే నీవేమీ చేయలేవు. నీ ద్వారా నేనే చేస్తాను అన్న దేవుని వాక్య సారాంశం నాకు గుర్తొచ్చిందన్నారు. అవును మనమేమీ చేయలేము. మంచి చేద్దామన్నా చేయలేము. మనలో మరో ఆలోచన పుట్టి చేయనివ్వదు. అదే దేవుని మీద ఆధారపడితే మనల్ని ఓ గొప్ప సాధనంగా మలచి వాడుకుంటారు. తద్వారా మనం చేసే సేవ అనేకుల్ని బలపరుస్తుంది. ఆదరిస్తుంది.. ఆలోచింపజేస్తుంది.

● యేసుకి శిష్యులైనవారు మాత్రమే పరిచర్య చేయగలరు.. రాణించగలరు. విశ్వాసులుగానే ఉండిపోతే ప్రయోజనం ఏముంటుంది? అందుకే యేసు తనకు శిష్యులను తయారు చేయమన్న బాధ్యత నాడు అపొస్తులులుకి అప్పగించారు. వారు వెళ్లి సేవలో ఎందర్నో శిష్యులుగా మలిచారు. అందువల్లే నాడు ప్రారంభమైన పరిచర్య నేడూ జరుగుతుంది. ఇది యేసు రాకడ వరకు కొనసాగుతుంది. అందుక్కారణం – యేసుకి శిష్యులుగా నిరంతరం మార్పు చెందుతున్న విశ్వాసులే.

● ఒకప్పుడు మనం ఎగిరే ధూళిలాంటి వారము. ఇప్పుడు మనల్ని కదలని స్థిరమైన బండల్లా మార్చారు యేసు. ప్రతి జనరేషన్‌లోను ఆయన నమ్మకస్తులను వెదకి వాడుకొంటున్నారు. అందు మనమున్నామని గుర్తించి స్తుతించాలి. మనం ఏకీభవించి వేటిని బంధిస్తామో అవి బంధించబడతాయి. వేటిని విప్పుతామో అవి పరలోకంలో విప్పబడతాయి. అంతటి ధన్యత మనకుంది. ధన్యులకే పరలోకతాళంచెవి ఇవ్వబడుతుంది. మనమంతా యేసు శిష్యుడైన పేతురు లాంటి వారము కావాలి. అలాగే మన పాపాల్నే క్షమించమంటూ ప్రార్థించే స్థితినుంచి ఇతరుల పాపాల్ని సహితం క్షమించే ఉన్నత స్థితికి ఎదగాలి. అలా మనం మరో నూతన సంవత్సరంలోకి ప్రవేశిద్దామంటూ నాడు బిషప్ ఎం.ఎ.పాల్ తన ప్రసంగాన్ని ముగించారు.

## 30 డిసెంబర్ 2017 సంఘము – మాదిరి

◆ థెస్సలోనిక సంఘాన్ని పౌలు కేవలం ఒక నెలలోనే స్థాపించాడు. అది స్థాపించబడి ఇప్పటికి సుమారు 1900 సం॥లు పైనే గడిచింది. చిన్న సంఘంగా స్థాపించబడి నేటి వరకు నిలిచి తన సాక్ష్యాన్నిస్తున్న సంఘమది. స్థాపించబడిన కొద్దినాళ్లకే అది గొప్ప సాక్ష్యం కలిగిన సంఘంగా నాడే గుర్తించబడింది. దానికోసం పౌలు ఎంతగా కష్టపడి ఉంటాడో మనం గుర్తించాలి. మనం అదే మాదిరి చూపాలి.

◆ సంఘమంటే జనము. బిల్డింగులు కాదు. బిల్డింగులు నడిచివెళ్లవు. మనమే నడిచివెళ్లే జీవముగల సంఘము. ఆదిమ సంఘస్తులు మనలా ఓ ప్రాంతంలోనున్న బిల్డింగ్‌కు చర్చ్ అంటూ వెళ్లి ఆరాధించేవారుకాదు. వారు ఇంటింటికి వెళ్లి ఆరాధనలు జరిపేవారు. అందుకే నాడు స్థాపించబడిన సంఘం వర్థిల్లింది. కేవలం 8సం॥ల్లోనే 20వేల మందితో సంఘం విరాజిల్లింది. స్టెఫెన్ దేవునియొద్ద సుమారు 9వేల గంటలు, శిష్యులు యేసునొద్ద 20వేల గంటలు గడిపి నేర్చుకున్నారన్నది చరిత్ర ఇస్తున్న సాక్ష్యం. జనమే సంఘం కాబట్టి సంఘం స్థలం నుంచి మరో స్థలానికి నడచి వెళ్లేదిగా ఉండాలి.

◆ దేవుని గురించిన సందేశం కేవలం వ్యక్తుల నుంచే వస్తుంది గాని భవనముల నుంచి కాదని ఎరగాలి. అందువల్లే మన గురించి – మనం దేవునికి ఆలయమై ఉన్నామని రాయబడింది. మనం నిజ క్రైస్తవులమైతే దేవున్నే ప్రేమిస్తాము. ఆయనే మనల్ని కడ వరకు నడుపుతాడు. అప్పుడు ప్రేమే మనలో నిండుకొని ఉంటుంది. ధనం మన పాదాల దగ్గరుంటుంది. యేసుక్రీస్తే మన శిరస్సు. మనల్ని ఆయనే నడపాలి.. ధనం కారాదు. సంఘంలోపల 'లోకం' కనబడకూడదు. లోకం 'సంఘంలో' కనబడేట్లు మనం ప్రభు పరిచర్య చేయాలి. ఇంకా ఎన్నో విషయాలను సంఘస్తులతో బిషప్ ఎం.ఎ.పాల్ పంచుకున్నారు.. తద్వారా అందర్ని హెచ్చరికతో మరో నూతన సంవత్సరంలోకి ప్రవేశించేట్లు ఆయత్తపరచారు.



ప్రసంగానంతరం విశ్వాసుల్ని బాప్తిస్మాలకు సిద్ధపరుస్తున్న దృశ్యం

# మూర్ఖప్రవర్తన

**(6వ, పేజీ తరువాయి)** దేవుడు ఇశ్రాయేలు ప్రజలను ఎంతో ప్రేమించాడు. వారు తప్పులు చేసినప్పుడు వారిని సరిదిద్దడానికి ఎంతో మంది ప్రవక్తలను, సేవకులను అభిషిక్తులను వారి యొద్దకు పంపించినను వారి మాటకు చెవి యొగ్గకుండ తమ దుష్టహృదయ కాఠిన్యమునుబట్టి నడుచుకొనుచు మరి దుష్టులయ్యారు. వారు దేవుని ఉగ్రతకు, శిక్షకు పాత్రులయ్యారు. దేవుని మాటలు వినకుండ హృదయం కఠినపరచుకొని మూర్ఖముగా ప్రవర్తిస్తే శిక్ష తప్పదు.

'అయినను వారు తమ దుష్టహృదయములో పుట్టు మూర్ఖతచొప్పున నడుచుచు వినకపోయిరి; చెవియొగ్గినవారు కాకపోయిరి, వారు అనుసరింపవలెనని నేను వారికాజ్ఞాపించిన ఈ నిబంధన మాటలన్నిటి ననుసరించి నడువలేదు గనుక నేను ఆ నిబంధనలోని వాటినన్నిటిని వారిమీదికి రప్పించుచున్నాను.' -యిర్మియా 11:8

దేవుని మాట వింటే ఆశీర్వాదము; వినకుంటే శిక్ష వస్తుంది. దేవుడు ఇశ్రాయేలు ప్రజలు తన మాట వినాలని ఎంతో ఆశించాడు. అయినను వారు విననందున వారిని వారి స్వకీయ ఆలోచనలు బట్టి నడుచుకొనునట్లు వారి హృదయ కాఠిన్యమునకు అప్పగించాడు.

'అయినను నా ప్రజలు నా మాట ఆలకింపకపోయిరి. ఇశ్రాయేలీయులు నామాట వినకపోయిరి. కాబట్టి వారు తమ స్వకీయాలోచనలనుబట్టి నడుచుకొనునట్లు వారి హృదయకాఠిన్యమునకు నేను వారినప్పగించితిని. అయ్యో నా ప్రజలు నా మాట వినినియెడల ఇశ్రాయేలు నా మార్గముల ననుసరించినయెడల ఎంత మేలు! అప్పుడు నేను వేగిరమే వారి శత్రువులను అణగద్రొక్కుదును. వారి విరోధులను కొట్టుదును. యెహోవాను ద్వేషించువారు వారికి లొంగుదురు. వారి కాలము శాశ్వతముగా నుండును.' – కీర్తన 81:11–15

ఇశ్రాయేలు ప్రజలు మూర్ఖులు, మెడవంచని జనాంగము, కఠినహృదయులుగా ఉన్నారు. దేవుని మాట వినకుండ తమ సొంత ఆలోచనలను బట్టి నడుచుకుంటున్నారు. అందుకే దేవుడు వారిని వారి హృదయకాఠిన్యమునకు అప్పగించాడు. దేవుడు నిన్ను హృదయకాఠిన్యమునకు అప్పగిస్తే ఏ మాట విన్నా నీకు చలనముండకుండ రాతి గుండెగా నీ హృదయం మారిపోతుంది. ఎన్నిసార్లు గద్దించినను లోబడనివాడు హఠాత్తుగా పడిపోతాడు. గనుక దేవుని గద్దింపుకు లోబడి నీ ప్రవర్తన చక్కపెట్టుకోవాలి.

'ఎన్నిసార్లు గద్దించినను లోబడనివాడు మరి తిరుగులేకుండ హఠాత్తుగా నాశనమగును.' – సామెతలు29:1

'మూర్ఖ ప్రవర్తనగలవాడు హఠాత్తుగా పడిపోవును.'

– సామెతలు 28:18

ఇశ్రాయేలు ప్రజలు వారి మూర్ఖస్వభావమునుబట్టి దేవుని మాట విననొల్లక శత్రువుల చేతికి అప్పగింపబడ్డారు.

'తమ పితరులు యెహోవా ఆజ్ఞలను అనుసరించి నడిచిన మార్గమునుండి త్వరగా తొలగిపోయి ఇతర దేవతలతో వ్యభిచరించి వాటికి నమస్కరించిరి; తమ పితరులు ఆ ఆజ్ఞలను అనుసరించినట్లు వారు నడవకపోయిరి. తమ శత్రువులు తమ్మును బాధింపగా వారు విడిచిన నిట్టూర్పులు యెహోవా విని సంతాపించి వారికొరకు న్యాయాధిపతులను పుట్టించి, ఆ యా న్యాయాధిపతులకు తోడైయుండి వారి దినములన్నిటను వారి శుత్రువుల చేతులలోనుండి ఇశ్రాయేలీయులను రక్షించెను. ఒక్కొక్క న్యాయాధిపతి చనిపోగా వారు వెనుకకు తిరిగి యితర దేవతలను అనుసరించి పూజించుచు వాటికి సాగిలపడుచు ఉండుటవలన తమ క్రియలలో నేమి తమ మూర్ఖప్రవర్తనలోనేమి దేనిని విడువక తమ పూర్వికులకంటె మరి మిగుల చెడ్డవారైరి.' – న్యాయాధి. 2:17–19

ఇశ్రాయేలు ప్రజలు శత్రువుల చేతికి అప్పగింపబడినప్పుడు, వారి నిట్టూర్పులు విని దేవుడు దు:ఖపడి వారిని శత్రువుల చేతిలోనుండి రక్షిస్తున్నాడు. న్యాయాధిపతుల మాట వినకుండ యితర దేవతలను పూజిస్తూ యెహోవా దేవుని విడిచిపెడుతున్నారు. వారు తమ మూర్ఖ ప్రవర్తనతో దేవుని దు:ఖపెడుతు మిగులు చెడ్డవారయ్యారు. దైవకార్యములు మరచి దేవునికి దూరమవుతున్నారు. చెడుతనము వదలకుండ కఠినహృదయులవుతున్నారు. ఇలాంటి దుష్టహృదయము మనలో ఉండకుండ జాగ్రత్తపడాలి. దేవుడు చేసిన మేలులు మరచి ఇతర దేవతలను అనుసరిస్తున్నారు. ఇశ్రాయేలీయుల పతనమునకు వారి మూర్ఖ స్వభావమే కారణము.

వాక్యము ధ్యానిస్తున్న మనలో ఇలాంటి మూర్ఖ స్వభావముంటే వాక్యమనే అద్దములో చూచుకొని ప్రవర్తన సరిచేసుకోవాలి. నాటి ఇశ్రాయేలీయుల జీవిత చరిత్ర నేటి దినములలోనున్న మనకు దృష్టాంతముగా ఉంది. వారు చేసిన తప్పులు మనము చేయకుండ జాగ్రత్తపడాలి. దేవుని వాక్యము నిన్ను గద్దించినప్పుడు నీ స్వభావము మార్చుకోవాలి. ఇతరులపై దయ, జాలి, ప్రేమ కలిగియుండాలి. ఇతరులను క్షమించే స్వభావముండాలి. దేవుడు చేసిన మేలులు మరువకుండ కృతజ్ఞతగల హృదయముతో ఎల్లప్పుడు దేవుని స్తుంతించాలి. మూర్ఖత్వము నీలో ఉంటే తొలగించుకోవాలి. ఎవరైనా నిన్ను గద్దిస్తే ఎవరు నువ్వు నాకు చెప్పడానికి అంటూ తృణీకరించకుండ గద్దింపుకు లోబడి నీ ప్రవర్తన చక్కబెట్టుకోవాలి. అట్టివారియందు దేవుడు ఆనందిస్తాడు; ఎవడు నా మాట విని వణకుచుండునో వానినే నేను దృష్టిస్తున్నానని అంటున్నాడు. దేవుడు మహోన్నతుడైనను దీనుల మధ్య నివసిస్తాడు. దేవుని మాట విని దాని ప్రకారము నడుచుకొనే వారిని దేవుడు వెయ్యి తరముల వరకు ఆశీర్వదిస్తాడు. దేవుని మాట వింటే అన్నీ ఆశీర్వాదములే, వినకుంటే శాపము, కీడు, శిక్ష తప్పదు. అందుకే మూర్ఖముగా ప్రవర్తించకుండ దేవుని మాట వినాలి.

'అతిశ్రేష్టమైన గోధుమల ననుగ్రహించి నేను వారిని పోషించుదును కొండ తేనెతో నిన్ను తృప్తిపరచుదును.' – కీర్తనలు 81:16

దేవుని మాట వినకుండ హృదయము కఠినపరచుకుంటే నిను భ్రష్టత్వమునకు అపవిత్రతకు అప్పగిస్తాడు. దేవుని మాటలు శ్రద్ధగా విని వాటిని అనుసరించి నడుచుకుంటూ, నీ ప్రవర్తన చక్కబెట్టుకుంటూ యేసు రక్తములో కడుగబడి పరిశుద్ధపరచబడాలి. యేసు రక్తము సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేస్తుంది.

కొందరు శ్రమలలో దేవుని దూషిస్తారు. మూర్ఖపు మాటలు మాట్లాడుతారు. దేవుని దూషిస్తారు. యోబు సమస్తము కోల్పోయినప్పుడు యోబు భార్య అలాగే మూర్ఖముగా మాట్లాడుతుంది.

'అందుకు యెహోవా – అతడు నీ వశమున నున్నాడు; అతని ప్రాణము మాత్రము నీవు ముట్టవద్దని సెలవిచ్చెను. కాబట్టి అపవాది యెహోవా సన్నిధినుండి బయలువెళ్లి, అరికాలు మొదలుకొని నడినెత్తివరకు బాధగల కురుపులతో యోబును మొత్తెను. అతడు ఒళ్లు గోకుకొనుటకై చిల్ల పెంకు తీసికొని బూడిదెలో కూర్చుండగా అతని భార్య వచ్చి నీవు ఇంకను యథార్థతను వదలకయుందువా? దేవుని దూషించి మరణము కమ్మనెను.'

– యోబు 2:6–9

యోబు యథార్థవంతుడు, న్యాయవంతుడు చెడుతనమును విసర్జించి దేవునియందు భయభక్తులు గలవాడు. అతడు సమస్తము కోల్పోయి శ్రమలో ఉన్నాడు. అనారోగ్యంతో బాధపడుతుంటే అతనిని ఓదార్చి ఆదరించి పరిచర్య చేయవలసిన భార్య పరిచర్య చేయకపోగా దేవుని దూషించి చావమంటుంది. కొందరు స్త్రీలు ఇలాగే మాట్లాడుతారు. తెలివిలేని మూర్ఖురాండ్రు. నీ మాటలో శక్తి ఉంటుందని మరచిపోకు. ఒకవేళ నీ మాట చొప్పున జరిగితే లబోదిబోమని ఏడ్చినా గుండెకొట్టుకున్నా లాభమేమీ ఉండదు. కాబట్టి జాగ్రత్తగా మాట్లాడాలి. మూర్ఖపు మాటలు నీ నోటికి రానీయకూడదు. నీ భర్తకు అనారోగ్యం వస్తే, ప్రేమతో పరిచర్య చేయాలి, ఆదరించాలి. ప్రేమ దోషములన్నిటిని కప్పుతుంది. అంతేగాని చావమని కోరుకోకూడదు.

'అందుకతడు – మూర్ఖురాలు మాటలాడునట్లు నీవు మాటలాడుచున్నావు; మనము దేవునివలన మేలు అనుభవించుదుమా, కీడును మనము అనుభవింప తగదా అనెను, ఈ సంగతులలో ఏ విషయమందును యోబు నోటి మాటతోనైనను పాపము చేయలేదు.'

– యోబు 2:10

దైవజనుడైన యోబు మనకు మంచి మాదిరిగా యున్నాడు. అన్నీ కోల్పోయినా దేవుడు అన్యాయము చేశాడని దేవుని దూషించలేదు. యెహోవా యిచ్చెను యెహోవా తీసికొనెను. ఆయన నామమునకు స్తుతి కలుగును గాక అంటూ శ్రమలలో కూడా దేవుని స్తుంతించారు. తన నోటితో పాపము చేయలేదు. మూర్ఖురాలైన యోబు భార్యకు అన్నీ పోయినా దేవుడున్నాడనే జ్ఞానము లేక ఉన్న భర్తను కూడ చావమంటుంది. ఎంత మూర్ఖురాలు. వాక్యము ధ్యానిస్తున్న నీలో ఇలాంటి మూర్ఖపు స్వభావముంటే తొలగించుకోవాలి. శ్రమలలో దేవుని స్తుంతించాలి. శ్రమలలో ఎన్నో విలువైన పాఠములు నేర్చుకుంటావు.

'నేను నీ కట్టడలను నేర్చుకొనునట్లు శ్రమనొంది యుండుట నాకు మేలాయెను.' – కీర్తనలు 119:71 అని కీర్తనకారుడంటున్నాడు.

కొందరు భర్తలు మోటుగా మూర్ఖముగా ప్రవర్తిస్తారు. భార్యలను భయంకరమైన చెడ్డమాటలు తిడతారు. భార్యను నీకు సాటియైన సహాయముగా దేవుడు అనుగ్రహించాడు. ఆమెను నీ సొంత శరీరమువలె ప్రేమించాలి. కొందరు జగడగొండి స్త్రీలు మూర్ఖముగా ప్రవర్తిస్తుంటారు. భర్త నీకు దేవుడిచ్చిన శిరస్సు. భర్తను ప్రేమించాలి, గౌరవించాలి, పరిచర్య చేయాలి. భర్తలేని స్త్రీకి గౌరవముండదు. కొందరు తలిదండ్రులు పిల్లలను ఎడాపెడామని కొడుతుంటారు. గర్భఫలము యెహోవా ఇచ్చు బహుమానము. పిల్లలు దేవుడు నీకిచ్చిన స్వాస్థ్యము. వారు మూర్ఖులుగా ప్రవర్తిస్తే అస్తమానము తిట్టకుండా వారి కొరకు ప్రార్థించాలి; వారికి కోపము రేపకుండ నెమ్మదిగా ప్రేమతో నచ్చచెప్పాలి. బాలుడు నడువవలసిన త్రోవను వారికి నేర్పించినప్పుడు వారు పెద్దవారైనా దానిలో నుండి తొలగిపోరు, నీ కన్నీటి ప్రార్థన తప్పక వారిని రక్షిస్తుంది. నీ మధ్య నీ పిల్లలను ఆశీర్వదిస్తాడు. ఎప్పుడూ కొడుతూ తిడుతుంటే పిల్లలు విసికిపోయి యింటి నుండి వెళ్లిపోయి చెడు అలవాట్లకు బానిసలయి చెడు సాంగత్యముతో నశించిపోతారు. కాబట్టి తలిదండ్రులు జ్ఞానము కలిగి ప్రవర్తించాలి. మూర్ఖులుగా తెలివితక్కువగా ప్రవర్తించకూడదు. మూర్ఖ స్వభావముంటే తొలగించుకోవలి.

'ఒకడు తెలివి లేకుండుట మంచిది కాదు తొందరపడి పడచువాడు దారి తప్పిపోవును. ఒకని మూర్ఖత వాని ప్రవర్తనను తారుమారు చేయును.' – సామెతలు 19:2

'మూర్ఖపు మాటలు నోటికి రానియ్యకుము.' – సామెతలు 4:24

'యథార్థవంతుల యథార్థత వారికి త్రోవ చూపించును ద్రోహుల మూర్ఖస్వభావము వారిని పాడుచేయును.' – సామెతలు 11:3

పరిశుద్ధ గ్రంథములో ఎందరో మూర్ఖముగా ప్రవర్తించి శిక్షింపబడ్డారు. అబీగయీలు చక్కనిది, తెలివిగలిగినది, రూపసి ఆమె భర్త నాబాలు మోటువాడు. త్రాగుబోతు, మూర్ఖ స్వభావము గలవాడు. అట్టి దుర్మార్గునితో అబీగయీలు దైవభయము కలిగి నడుచుకుంటూ తన కుటుంబము మీదికి రానున్న కీడును తెలివితో సమయస్ఫూర్తితో తప్పించింది. దావీదు రాజు నాబాలుయొక్క సహాయం కోరినప్పుడు యెష్షయి ఎవడు? దావీదు ఎవడు? అని మూర్ఖముగా మాట్లాడితే దావీదు కోపగించి సైనికులతో వారి మీదకు రావడానికి ఆలోచిస్తుండగా, దాసులద్వారా ఈ సంగతి తెలుసుకున్న అబీగయీలు కానుకలతో దావీదును ఎదుర్కొని అతనిని క్షమించుమని వేడుకొంటుంది. (1 సమూ. 25వ అధ్యాయం)

దేవుడు సద్భావముగల వారియెడల సద్భావము చూపుతాడు. మూర్ఖుల యెడల వికటముగా ఉంటాడు.

'సద్భావముగలవారి యెడల నీవు సద్భావము చూపుదువు మూర్ఖుల యెడల నీవు వికటముగా నుందువు.' – కీర్తనలు 18:26

'అపహాసకులకు తీర్పులును బుద్ధిహీనుల వీపులకు దెబ్బలును నియమింపబడినవి.' – సామెతలు 19:29

బుద్ధిహీనులు మూర్ఖులై వారి మూర్ఖతను కనుపరచి దెబ్బలు తింటారు.

'పిల్లలను పోగొట్టుకొనిన యెలుగుబంటిని ఎదుర్కొనవచ్చును గాని మూర్ఖపుపనులు చేయుచున్న మూర్ఖుని ఎదుర్కొంటే అది నిన్ను చీల్చి వేస్తుంది. అలాంటి ఎలుగుబంటినైనా ఎదుర్కొనవచ్చునేమో గాని మూర్ఖులను ఎదుర్కొవడము ఎంతో కష్టము.

'తన దృష్టికి జ్ఞానిననుకొనువానిని చూచితివా? వానిని గుణపరచుటకంటె మూర్ఖుని గుణపరచుట సుళువు.' – సామెతలు 26:12

మూర్ఖుని గుణపరచడము చాలా కష్టము, అసాధ్యమైనది. ఎందుకంటే మూర్ఖుని రోకట వేసి దంచినను వాని మూర్ఖత వానిని వదలిపోదు. అట్టి మూర్ఖునినైన గుణపరచవచ్చునేమో గాని తన దృష్టికి తాను జ్ఞానిననుకొనువానిని గుణపరచడము అసాధ్యము. కావున నేనే జ్ఞానిని, నాకు అన్నీ తెలుసని గర్వించకుండ ఇతరులు నీకు బుద్ధి చెప్పినప్పుడు హెచ్చించినప్పుడు లోబడి నడుచుకోవాలి. దేవుని వాక్యము నిన్ను గద్దిస్తే వెంటనే నిన్ను నీవు సరిచేసుకోవాలి. దేవునిమాట విన్నప్పుడు క్షేమము, ఆశీర్వాదము కలుగుతుంది. కాబట్టి నీలోనుండి మూర్ఖస్వభావము తొలగించుకోవాలి. మూర్ఖపు మాటలు నీ నోట రాకుండ జాగ్రత్తపడాలి. మూర్ఖ ప్రవర్తనను విడిచిపెట్టి దేవుని వాక్యానుసారముగా నడుచుకోవాలి. అట్టి కృప పరిశుద్ధాత్మ దేవుడు మీకు అనుగ్రహించును గాక.

**లోకోక్తులు**

❖ ఆలోచనకు కార్య రూపం ఇవ్వడం ప్రధానం. లేదంటే ఆలోచన ఆలోచనలాగే మిగి లిపోతుంది. - బుద్ధుడు

❖ ఒక వ్యక్తి గుణ గణాలను పరిశీలిం చాలనుకుంటే అతనికి అధికారం ఇచ్చి చూడండి - జాన్సన్

**రెడ్డి కులపు వధువు కావలెను**

Name : KOMATLA YAHOSHUA REDDY
Qualification - Bsc, Computers
D.O.B. 16/06/1982
Colour : Fair | Height : 5' / 7"
Profession : Readymade Business

**రెడ్డి కులపు వరుడు కావలెను**

Name : KOMATLA SHARONU PUSHPAM
D.O.B. 02/01/1979 (Late Marriage)
Colour : Fair | Height : 5'
Contact : K.Yedukondala Reddy
Nellore Ph : 9440649277






**Living Word Theological College**

*Admissions are in progress*

Contact for more information and for prospectus at office :
# 101, YMCA Complex,
S.D. Road
Sec'bad - 3. T.S.
040-27804433



Director : Dr.Dhana Raju Kota




యేసే క్రీస్తు అని ప్రకటించుటయే మనం చేయాల్సింది. అంతకు మించి మనం చేయాల్సిందేమీ లేదు. సంఘాల్లో రకరకాల వ్యాపారాలు కాదు చేయాల్సింది. అలాగే చూపాల్సింది టక్కుటమారా విద్యల్నీ కాదు. మనలో ఇతరులకు యేసుక్రీస్తునే చూపాలి.

పరిశుద్ధ గ్రంథంలో ముగింపులేని పుస్తకం - అపొస్తులుల కార్యములు. నాడు యేసు శిష్యుల కార్యక్రమాలు మొదలై... ఆయన రాకడ వరకు సాగుతూనే ఉంటాయి. అందుకే దానికి మాత్రం ముగింపులేదు.. ప్రభువు రాకడే దానికి ముగింపు.

- రెవ.డా. డి.ఎస్.ఎన్.రాజు,
గాజువాక, విశాఖ.




బ్రదర్ వై.ధనరాజు జయకుమారి దంపతులు తమ భావి జీవితాన మరెన్నో వివాహ మహోత్సవాలు జరుపుకోవాలని కోరుకుంటూ వారికోసం ప్రార్థిస్తున్నాం. - సేవకులు, కుటుంబీకులు, తెలుగు రాష్ట్రాలు. (30-12-2017)






పాఠకులకు సేవకులకు, ప్రోత్సాహకులకు, సహకారులకు
**క్రీస్తు శకం 2018**
నూతన సంవత్సర శుభాకాంక్షలు
- 'క్రైస్తవనాడు' కుటుంబాలు, తెలుగు రాష్ట్రాలు

# కిరణ్ కృష్ణ వారి క్రిస్మస్ పండుగ!

**సీతమ్మధార, విశాఖపట్నం :** కిరణ్‌కృష్ణ రియల్‌ఎస్టేట్ అధినేత కృష్ణ ప్రసాద్ బలమైన ఆధ్యాత్మిక చింతనగలవారు. విశాఖ రియల్ ఎస్టేట్ రంగానికి ఆద్యులు! వారు ప్రతియేటా క్రిస్మస్ పండుగను తమ ఇంట ఆనవాయితీగా జరుపుతున్నారు. ఆ యా విషయాలు 'క్రైస్తవనాడు' పాఠకులకు విధితమే. ఈ యేడూ క్రిస్మస్‌ను ఘనంగా జరిపారు. ఆపన్నులకు సహాయమందించారు.. చలికాలం కాబట్టి అందరికి దుప్పట్లు, ఇచ్చారు. ఆహారపొట్లాలనూ పంపిణీ చేసారు. ప్రతియేటా క్రిస్మస్‌ను మానక చేస్తున్న వారిని గురించి, వారి కుటుంబీకులను గురించి వారి సంస్థలను గురించి క్రైస్తవులు ప్రార్థిస్తుంటారు. ఈ విషయాలను 'క్రైస్తవనాడు'లో చూసిన అనేక మంది క్రైస్తవులు తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తు వారికోసం మేమూ ప్రార్థిస్తున్నామని తెలియజేస్తుంటారు. కార్యక్రమానికి చిత్రాలే ఇవి..

ఆప్యాయతతో పలుకరిస్తున్న కృష్ణ ప్రసాద్



వరుస క్రమంలో అందర్నీ పలుకరిస్తూ సహకరిస్తున్న వైనం



తమ సంస్థలో ఉన్న ఉద్యోగులు, తదితరులతో ...





Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.